




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## రైతులు.....

# ఆందోళన పడొద్దు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి
- రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుంది
- రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
- రానున్న మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,28 మే, తరంగాలు:**:రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని ఖానాపూర్,పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పర్వతగిరి మండలంలోని



వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి

## ట్రంపు విధానాలతో భారత

# విద్యార్థులకు తీవ్ర నష్టం




**ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్**

**వరంగల్ ప్రతినిధి, మే 28,తరంగాలు** :అమెరికా ట్రంప్ విధానాలతో వర్తమాన దేశాలకు, విదేశీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని అయినా ప్రధాని మోడీ అమెరికా అడుగులకు మడుగులొత్తే పద్ధతుల్లో ట్రంపు విధానాలను సమర్ధించడం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సమావేశాలు గత రెండు రోజులుగా వరంగల్లో జరుగుతున్న సందర్భంగా అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్భవన్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో ఆర్థికమాంద్యం పెరుగుతున్నదని అమెరికా సైతం అదే దిశలో కొనసాగుతున్నదని అది కప్పిపుచ్చుకోవడానికి ఇతర దేశాల్లో వచ్చిన తగాదాలను తన అనుకూలంగా మార్చుకునేందుకు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నదని అలాగే కొన్ని దేశాలపై కక్ష కట్టి విపరీతమైన పన్నులను విధిస్తూ అమెరికాలో చదువుకునే విదేశీ

## చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది

# చదువు ఒక్కటే



- అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం
- కష్టపడి చదవి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలి
- టాలెంట్ ఎవరి సొత్తు కాదు కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరు విజయం సాధించవచ్చు
- హైదరాబాద్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటుచేసిన గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2

## లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు

# పటిష్ట కార్యాచరణ అమలు

- లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ.
- జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ
- రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క






**వరంగల్ ప్రతినిధి,28 మే, తరంగాలు:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో

2

# రైతులు ఆందోళన పడొద్దు

(మొదటి తరువాయి) పరిశీలించారు.జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల పండించిన వరి ధాన్యం పట్ల తడవకుండా తీసుకొంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించి, సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు. మాయచ్చర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.రానున్న మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు,టార్పాలిన్స్





అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, , హార్టికల్చర్, తదితర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు.ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు. తడిసీన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైస్ మిల్లర్లకు తరలించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పోరా సంభవ సరఫరాల అధికారి కిష్టయ్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహాశీల్దార్లు, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ

(మొదటి తరువాయి) కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పాల్గొని, రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్




గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ రామీరెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి సురేష్, ఎల్ డి ఎం రాజు జిల్లా బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్లు పుష్ప, రమేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రంపు విధానాలతో భారత విద్యార్థులకు తీవ్ర నష్టం

(మొదటి తరువాయి) విద్యార్థులపై అనేక ఆంక్షలు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఈ క్రమంలో ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన భారత ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ట్రంపు విధానాలకు మోకరిల్లి దేశానికి తీరని నష్టాన్ని చేకూరుస్తుందని, ప్రభుత్వ రక్షణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్తాన్ పై దాడి చేసి ఏమి సాధించకుండా సాధించినట్లు ప్రచార ఆర్భాటాన్ని కొనసాగిస్తూ మతోన్మాద చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో ఆకలి దారిద్యం, నేరాలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోకుండా మావోయిస్టులపై ఆపరేషన్ కగారు పేరుతో అత్యంత క్రూరంగా చంపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆ దిశలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టుల ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నదని ఇప్పటికే కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో ఏకీకరణ చర్చలు జరిగాయని వాటి ఫలితాలు భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలుకుతాయని తెలిపారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక



రైతాంగ ఉద్యమం మోడీ ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిందని అలాంటి ఉద్యమాలను నిర్మించేందుకు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయని రాజకీయాలకి అతీతంగా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పంటల మద్దతు ధర చట్టంకై ఉచిత ఉపకరణాలకై నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపుకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మహేంద్ర నేహా, అనుభవ్ దాస్ శాస్త్రి, కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు అప్పరపురి నరసయ్య మాలి ప్రభాకర్ మల్లికార్జున్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది

# చదువు ఒక్కటే



**హైదరాబాద్, మే 28,తరంగాలు** :హైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు. దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతిపెద్ద మహమ్మారి డ్రగ్స్ అన్నారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మీ చుట్టూ ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీ వంతు సహాయం అందించాలన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.



### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కృషి చేసిన

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు కృతజ్ఞతలు

**టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ సెక్రటరీ**
**రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి,మే 28, తరంగాలు** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను వర్ధన్నపేట నియోజకవర్గంలో మంజూరు చేయడం హర్షనీయమని దీనికి కృషి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గడప గడపకు తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు ను వర్ధన్నపేట నియోజకవర్గంలో మంజూరు చేస్తూ రూ. 200 కోట్లతో పరిపాలన అనుమతులకు ఇస్తూ జీవో జారీ అభినందనీయమని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,వర్ధన్నపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు నియోజకవర్గ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

### రైతు సంక్షేమానికి కాంగ్రెస్

# ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**






**వరంగల్ ప్రతినిధి,మే 28,తరంగాలు**
రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం గీసుగోండ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని రైతులు కాలానికి అనుగుణంగా మారాలని,పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి వచ్చి లాభాలు ఆర్జించవచ్చు అన్నారు.రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు.నిత్యం ఫెర్టిలేజర్ ఎరువుల పై ఆధారపడటం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు.రైతులు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు,సూచనలు తీసుకోవడం వల్ల రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు.ప్రతి మండలంలో 125 ఎకరాల భూమిలో సేంద్రియ వ్యవసాయం చేసి రైతులను చైతన్యం చేయబోతున్నామని అన్నారు.వ్యవసాయం లో నూతన సాంకేతికత ఉపయోగం పెరిగింది అని రైతులు ఆవిధంగా ఆలోచన చేయాలి అన్నారు.పాడి పరిశ్రమల అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానని దాని ద్వారా ఎరువులు సేంద్రియ వ్యవసాయం లభ్యమవుతుందన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలి
- ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి
- అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపొద్దు
- మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్‌ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలి
- ఈ జిల్లా మేనేజర్ రాజ్కుమర్



**వరంగల్ ప్రతినిధి,28 మే, తరంగాలు:** మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ జిల్లా మేనేజర్ రాజ్కుమర్ అన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ , ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకలాపాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్‌ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్స్ ఎసిపిగా సదయ్య



**తరంగాలు,మే :28, క్రైమ్. ప్రతినిధి ఉమ్మడి జిల్లా:**
రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన ఏసిపి గా సదయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిఐడి విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన సదయ్య గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

# మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం







**హన్మకొండ ప్రతినిధి, మే 28,తరంగాలు** :మెడికవర్ హాస్పిటల్ వారి సహకారం తో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్) కార్యాచరణ లో భాగంగా మల్లికా%శీ%బ మనో వికాస కేంద్ర%శీ%లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికాంబ మనో వికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులయిన చిన్నారులకు , సిబ్బందికి న్యూరాలజీ మరియు బిపి, షుగర్, పల్స్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డా.కె అనితా రెడ్డి హాజరై ప్రారంభించి మాటాడుతూ మెడికవర్ హాస్పిటల్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఇక్కడ ఉచిత వైద్య శిబిరము నిర్వహించమని కోరగానే మానసిక దివ్యాంగు లయిన చిన్నారులకి, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించింద%శీ% చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని,దేవుడు అన్ని చోట్ల సేవ చేయలేడు కాబట్టి వైద్యున్ని సృష్టించాడు. ఈ వైద్య వృత్తి లో ఉండి ఇలాంటి పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందన నీయమని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో అవసరార్థులకు సేవ చేయడానికి ముందుకు రావాలని, ఇది అందరికి స్ఫూర్తి నిచ్చే కార్యక్రమం అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ అనితా రెడ్డి తో పాటు మెడికవర్ హాస్పిటల్ డాక్టర్స్ డా,, డి. ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ పిల్లలను పరీక్షించి ఉచిత మందులు తదుపరి పిల్లలకు పండ్లు పంపిణీ చేయంద%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో డా. జనత రెడ్డి జనరల్ ఫిజీషన్, ప్రవీణ్ కుమార్ మార్కెటింగ్ మేనేజర్, మల్లికా%శీ%బ మనో వికాస కేంద్ర%శీ% నిర్వాహకులు బండ రామలీల, కోడం కళ్యాణ్, సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి భౌతిక దేహానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

# పత్రి భానుప్రసాద్ నివాళి

**వర్ధన్నపేట ప్రతినిధి, మే 28,తరంగాలు:** మృతురాలి భౌతిక దేహానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్ నివాళు లర్పించారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన మైదం ఉప్పల్లమ్మ అనారోగ్యం మృతి చెందింది. బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపిఎస్ అధికారి కే. ఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. ఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు వారి నివాసానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి భానుప్రసాద్ వెళ్ళి ఉప్పల్లమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను



పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుళ్ల రవి,మైదం బుచ్చిమల్లు,నంపెల్లి యాదగిరి,గడ్డం సమ్మయ్య,ఎండి మక్సూద్,మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన


## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, మే 28,(తరంగాలు):** మండల కేంద్రంలో పెందోట సత్తయ్య మరణించినందున పెందోట సత్తయ్య పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా

# శీకాంత్ పుట్టినరోజు వేడుకులు



**పాలేరు ఆర్సీ,28మే: (తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జీళ్ళచెరువు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీకాంత్ (రేవంత్) పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కేక్ కటింగ్ చేయగా క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తగా ఎంతో కష్టపడిన శ్రీకాంత్ పార్టీ ఉన్నతి కోసం మరింత కష్టపడాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ కు దేవదేవుళ్ళు నిండు నూరేళ్ళు అయూరారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించే విధంగా దీవించాలని కోరారు. టూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, బాసు నాయక్, మంచా నాయక్, మునుగంటి రాములు, సుధాకర్, నాగన్న, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం

**పోతు వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా పోతు చంద్రశేఖర్ -లావణ్య దంపతుల సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 400వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహణ**

**వరంగల్ ప్రతినిధి, మే 28(తరంగాలు):**పోతు వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా స్వయంకృషి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మణికంఠ కాలనీ, కోటిలింగాల రోడ్డు, వరంగల్ జిల్లా కు చెందిన పోతు చంద్రశేఖర్ - లావణ్యదంపతుల కుమారుడు " పోతు అంఖిత్ (అమెరికా)", కూతురు " పోతు వైష్ణవి " పుట్టినరోజు సందర్భంగా పోతు చంద్రశేఖర్ - లావణ్య దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 400వ రోజు అన్నదాన




కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతు చంద్రశేఖర్ - లావణ్య, పోతు వైష్ణవి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్,



సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు నిరుపేద విద్యార్థులకు అర్థిక చేయూత

**పాలేరు ఆర్సీ, 28మే(తరంగాలు):** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలలో ఇటీవలే విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నలుగురు పేద విద్యార్థులకు జీళ్ళచెరువు గ్రామానికి చెందిన సువర్ణకంటి రామారావు అర్థిక చేయూతనందించారు. ఆ డబ్బులను కూసుమంచి తహసీల్దార్ వి.రవికుమార్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. పదోతరగతి ఫలితాల్లో 10గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులు పై చదువులు కోసం సహాయం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య సహాయం కోరగా తక్షణమే స్పందించిన ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, అమెరికాలో జాబ్ చేస్తున్న సువర్ణకంటి రామారావు వారి తండ్రి సువర్ణకంటి శంకర్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.40వేలు అర్థిక సహాయం అందించారు. కాగా బుధవారం కూసుమంచి రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ వి.రవి కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ విద్యార్థులతో మాట్లాడారు. వారి లక్ష్యం గురించి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ ఎలా ఉండాలి, ఎలా చదువుకోవాలనే విషయంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కూసుమంచి తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులను గుర్తించి వారి పై చదువుల కోసం అర్థిక చేయూతను అందించడం గోప్ప విషయమని, గొప్ప మనుషు ఉండాలని అన్నారు. విద్యార్థులకు సాయం అందించిన రామారావును, వారి చేత సహాయం అందించేందుకు ప్రయత్నం చేసినా పెంద్ర అంజయ్యలను అభినందించారు. పెంద్ర అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ



పాఠశాలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వ విద్యార్థులు పెంద్ర అంజయ్య, , సువర్ణకంటి లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్య, పాగోలు సన్నిరాజా, తల్లిదండ్రులు మల్సూరు, రమేష్, వెంకన్న,వీరబాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల

# ఆర్థిక సహాయం



**రంగారెడ్డి,మే 28 తరంగాలు ప్రతినిధి:**రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఐదు రోజుల క్రితం లకుమల్ల దుర్గమ్మ చనిపోయిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి గారు మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా కుటుంబానికి 3000 ఆర్థిక సాహాయం అందించారు.మూడు రోజుల క్రితం చనిపోయిన కల్వకోలు నారాయణ కూతురు కల్వకోలు కవిత అనారోగ్యంతో చనిపోవడం జరిగింది విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకుశాంతిచేకూరాలనిభగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా 3000 వేల



రూపాయలు ఆర్థిక అందించారు,%ఽ% మరియు గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ 1000 ఆర్థిక సాహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్, నాయకులు ఏ రవీందర్ గౌడ్,వద్దే రాజు, లకుమల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, కే మల్లేష్, కే శ్రీశైలం, ఎం.డి. అంజాత్, మిడత రమేష్, పులిజాల విష్ణు, పురం వేణు, కే జంగయ్య, ఎండి ముజ్జు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నల్గొండఆర్సి,మే 28, తరంగాలు:**నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి నల్గొండ జిల్లాలోకి నకిలీ విత్తనాలు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మేవారి పై దాడులు నిర్వహించి కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు .బయటి ప్రాంతం నుండి ఎట్టి పరిస్థితులలో జిల్లాకు నకిలీ విత్తనాలను రానీయవద్దని ఆమె అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్కోఫర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..నల్గొండ జిల్లాలో వరి, పత్తి తో పాటు ,ఇతర ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు పండించేందుకు ఎక్కువగా అవకాశం ఉందని ,ఈ సంవత్సరం ముందుగానే వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు పంటలు వేసుకునేందుకు ముందే చర్యలు తీసుకుంటారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విత్తనాలు అమ్మే వారు రైతులకు కల్తీ విత్తనాలు అమ్మి మోసం చేసే అవకాశం ఉందని, అందువల్ల నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ సంచాలకులు ,సబ్ ఇన్స్పెక్టర్లు వారివారి పరిధిలో నకిలీ విత్తనాల సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందుగానే అవసరమైన అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు . అనుమతి ఉన్న డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనాలని, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనవద్దని చెప్పారు. జిల్లాలో 140 మంది గజిటెడ్ అధికారులు వ్యవసాయ శాఖలో పని చేస్తుండగా ,జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి 97 మందిని అదనంగా జిల్లాకు నియమించేందుకు అంగీకరించడం పట్ల ఆమె కృతజ్ఞత తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా వీరు తోడవుతారని, అందువల్ల నకిలీ విత్తనాల పై గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకించి ఖమ్మం ఇతర ఆంధ్ర ప్రాంతం నుండి నకిలీ విత్తనాలు రావడానికి అవకాశం ఉందని,వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అంతేకాక పత్తి,ఉద్యాన విత్తనాలపై దృష్టి పెట్టాలని కోరారు.జిల్లా నకిలీ విత్తనాలమ్మే వారిపై పి డి యాక్ట్ నమోదు చేస్తామన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఈ. వ్యవసాయ సీజన్ లో అందుబాటులో ఉన్న విత్తనాలు, తదితర వివరాలను వెల్లడించారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు, హాజరయ్యారు.

# పశ్చిమ విద్యారంగంలో మరో మణిహారం

**200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జీఓ విడుదల చేసిన ప్రభుత్వం**

**ఏతుల ప్రభుత్వానికి చేతల ప్రభుత్వానికి తేడా సుస్పష్టం**

**విద్యావేత్తలను,విద్యార్థి సంఘాల నేతలను సంఘటితంతో మెప్పించిన**

**కోడిగుడ్డు మీద ఈకలు పీకేసే రాజకీయం మానుకోండి..**

**మీ పదేళ్ల అభివృద్ధి గురించి మా 15 నెలల అభివృద్ధి పై చర్చకు సిద్ధమా**

**సీఎం,డిప్యూటీ సీఎం రేవంత్,భట్టి చిత్ర పటాలకు క్షీరాభిషేకం**

**పశ్చిమ ఎమ్మెల్యే, నాయిని రాజేందర్ రెడ్డి**





**హనుమకొండ ప్రతినిధి, మే 28, తరంగాలు:** పశ్చిమ విద్యా సిగలో మరో మైలురాయి దాటిందని,ఈ మహత్తర ఘట్టానికి 200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జిల్లా మరియు నియోజకవర్గ ప్రజల పక్షాన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్ గా వమా రనున్నదని తెలిపారు.ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించేందుకు 4000 కోట్లతో 20 కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు.హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రజాప్రభుత్వంలో జరుగుతున్నాయని మెడికల్ హబ్ గా,ఎడ్యుకేషన్ హబ్ గా మరియు ఆధ్యాత్మిక నగరం గా అభివృద్ధి చెందుతున్నదని చరిత్రలో ఎన్నడూ జరగని భద్రకాళి అమ్మవారి మాడవీధులు,చెరువు ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని అన్నారు.మంగళవారం ఒక్కరోజే పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి జీఓ లను ప్రభుత్వం మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మీడియా ముందుకు తీసుకువస్తానని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో భాగంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారికి న్యాయం చేయాలని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.కొడిగుద్దుమీదా ఈకలు పీకే పనిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని చిన్న అంశాలను అభివృద్ధి ఆటంకులుగా ఉంటున్నారని మండిపడ్డారు.గతంలో మీ హయాంలో రహదారి చిరు వ్యాపారుల కోసం షట్టర్ ఏర్పాటు చేసి కేవలం మీ బినామీలకు ఇచ్చుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నష్టపోతున్న చిరు వ్యాపారాలకు వేజ్ అండ్ నాన్వెజ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తానని మీడియా ముఖంగా భరోసా కల్పించారు.మీ రాజకీయ జీవితంలో ప్రజలు 10 ఏళ్ళు పట్టం కడితే కనీస అభివృద్ధి చేయని మీరు నేడు ప్రజలకు మాకు అందలం ఎక్కిస్తే మేం చేస్తున్న అభివృద్ధికి ప్రశంసలు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విమర్శలు,ఖండించడం లాంటివి చేయొద్దని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఏ జిల్లాకు రాలేని నిధులను ఇక్కడకు తెచ్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటున్నామని 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని మీకు చిత్తశుద్ధి ఉంటే చర్చికి సిద్ధమా అని సవాల్ విసిరారు.నా స్థాయి కాదు అని గతంలో ప్రగల్భాలు పలికిన నేతలారా ఇప్పుడు నేను ఎమ్మెల్యే గా ప్రజల సహకారంతో గెలిచి మీ పాలనలో కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.అనంతరం స్థానిక నేతలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు.జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీమతి బంక సరళ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,సంపత్ యాదవ్,అంబేద్కర్ రాజు మరియు కా ం్ా ె్ం ట ం్ ౢ, నో ని య్ ం ం్ నాయకులు,అధ్యక్షులు,అభిమానులు పాల్గొన్నారు.